విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 25, ఏప్రిల్ 2023

నీటి సమస్యను పరిష్కరించిన అధికారులు

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని చిన్నబోధనం గ్రామంలో నెలకొన్న త్రాగు నీటి సమస్యను సోమవారం అధికారులు పరిష్కరించారు. ఈ నెల 24న విశాలాంధ్ర లో ప్రచురిత మైన "నీటి కోసం ప్రజల ఇక్కట్లు "అనే శీర్షిక కు స్పందించి ఆర్‌డబ్ల్యూఎస్ డిఈ రమేష్‌బాబు గ్రామంలో రక్షిత మంచినీటి పథకాన్ని సందర్శించి మర మత్తులు చేయించి త్రాగు నీటి సమస్యను పరిష్కరించారు. డిఈ మాట్లాడుతూ మంచి నీటి బోరు పథకానికి త్రీ ఫేస్ విద్యుత్ సరఫరా కాక పోవడంతో నీరు సరఫరా కాలేదన్నారు.విద్యుత్‌ను పునరుద్దరించి ఓవర్ హెడ్ ట్యాంకు ద్వారా కొళాయిల ద్వారా ప్రజలకు నీరు సరఫరా చేశామన్నారు.జేఈ జగ్గయ్య, పంచాయితీకార్యదర్శిసబియా,సచివాలయకార్యదర్శిపద్మావతి పాల్గొన్నారు.

మిడుతూరులో గుర్రం బండి పోటీలు

విశాలాంధ్ర - మిడుతూరు : మండల కేంద్రమైన మిడుతూరులో మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవం సందర్భంగా మే 1న గుర్రం బండి పోటీలు నిర్వహిస్తున్నట్లు బన్నూరు రామచంద్రారెడ్డి, బన్నూరు రామకృష్ణారెడ్డి, ముర్తుజావలి ఓ ప్రకటనలో తెలిపారు. మొదటి బహుమతి 25 తులాల వెండి, రెండో బహుమతి 20తులాలు, మూడవ బహుమతి 15 తులాలు,నాలుగో బహుమతి 10తులాలు,ఐదో బహుమతి 5తులాలు అందజేస్తామన్నారు. పోటీలలోపాల్గొనే వారు ప్రవేశ రుసుము రూ.200 చెల్లించాలన్నారు.

డ్రైనేజీ పనుల పరిశీలన

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ : మండల కేంద్రమైన ఉయ్యాలవాడ మోడల్ స్కూల్ సమీపంలో ఉన్న బీసీ కాలనీలో చేపట్టిన డ్రైనేజీ పనులను ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఫణీత్ కృష్ణ సోమవారం పరిశీలించారు. నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానందరెడ్డి మురికి కాలువ నిర్మాణం కోసం రూ. 20 లక్షలు ఎంపీ లాండ్స్ నిధులు మంజూరు చేయడంతో పనులు చేపట్టినట్లు ఏఈ పేర్కొన్నారు. 517 మీటర్ల పొడున కాల్వ నిర్మిస్తున్నట్లు వెల్లడించారు.

పొదుపు సంఘాలను బలోపేతం చేయండి

విశాలాంధ్ర - పాణ్యం : మండల కేంద్రంలో గల పొదుపు మండల సమాఖ్య కార్యాలయం నందు సోమవారం నంద్యాల క్లస్టర్ ఆళ్లగడ్డ క్లస్టర్‌లోని 10 మండలాల ఏసీలకు, ఏపీఎంలకు, సీసీలకు వివోఏలకు లోకోస్ యాప్ పైన మండల ఏపీఎం ఏఎస్ ప్రసాద్ వారి ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్య అతిథులుగా డిపిఎం ఐబి దానం,ఏసీ బాబురావు, ఏపీఎం పుణ్యవతి హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా డిపిఎం ఐబి దానం మాట్లాడుతూ దేశంలోనే ఆంధ్రప్రదేశ్ లోని సంఘాల పనితీరు బాగా ఉండటం వలన వారి సంఘాల లావాదేవీలను మొబైల్ బుక్ కీపింగ్ అనే యాప్ ద్వారా నమోదు చేయడంలో ప్రథమ స్థానంలో ఉన్నాము దీన్ని దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం వారు మన రాష్ట్ర మొబైల్ బుక్ కీపింగ్ ఆధారంగా లోకోస్ యాప్ అనే నూతన అప్లికేషన్ను రూపొందించడం జరిగింది.ఈ శిక్షణ కార్యక్రమం మూడు రోజులపాటు ఉంటుందన్నారు. కార్యక్రమంలో 10 మండలాల ఏపిఎంలు, సీసీలు,వివోఏలు హాజరుకావడం జరిగినది.

ముస్లింలకు షాది ఖానా నిర్మిస్తాం

విశాలాంధ్ర - అవుకు : పట్టణంలో ముస్లిం సోదరుల కోసం బనగానపల్లి శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి సహకారంతో షాది ఖానాను నిర్మిస్తున్నట్లు ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి, వైసీపీ యువ నాయకుడు చల్లా విగ్నేశ్వర్ రెడ్డిలు తెలిపారు. సోమవారం పట్టణంలోని చల్ల కార్యాలయంలో ముస్లిం పెద్దలు మరియు ముస్లిం సోదరులు ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి, వైసిపి యువ నాయకులు చల్లా విగ్నేశ్వర్ రెడ్డిలను కలిసి కబరస్తాన్ దగ్గర మరియు ఈద్గా దగ్గర ప్రహరీ గోడ నిర్మించాలని మరియు షాదీ ఖానాను నిర్మించడానికి అవసరం అయినా చర్యలు తీసుకోవాలని అన్నారు. సానుకూలంగా స్పందించిన చల్లా రాజశేఖర్ రెడ్డి చల్లా విగ్నేశ్వర్ రెడ్డి లు సమస్యను బనగానపల్లె శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడంతో స్పందించిన ఆయన మెట్టుపల్లి రోడ్డులో షాదీఖానా నిర్మాణానికి స్థలాన్ని కేటాయించి త్వరలోనే నిర్మాణ పనులు మొదలు పెడతామని హామీ ఇచ్చారని అన్నారు. అలాగే ప్రహరీ గోడల నిర్మాణం కూడా చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు డాక్టర్ జిలాని, మత్తేసా, ఖాజీ షఫీ, హుస్సేన్ మియా, రసూల్, షంషీర్,యూసుఫ్, తదితరులు పాల్గొన్నారు.

భూసార పరీక్షలు

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : భూసార పరీక్ష మట్టి నమూనా సేకరణ పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.అర్బన్ వ్యవసాయ సలహా మండలి చైర్మన్ షేక్ హాజి బైరాపురం మహబూబ్ బాషా మాట్లాడుతూ భూసార పరీక్ష వల్ల నెలలో పోషక లభ్యత తెలుస్తుంది అలాగే భూసార పరీక్షల ఫలితాల ఆధారంగా ఎంత మోతాదులో ఎంత మోతాదు ఎరువులు వేసుకోవాలని, భూమిలో ఏమైనా పోషకాలు తక్కువ ఉంటే వాటి ఆధారంగా ఎరువులు వేసినట్లయితే పంట దిగుబడి సాధించవచ్చు అని తెలియజేశారు. మట్టి మట్టి నమూనా సేకరణ ఏ విధంగా సేకరించాలో రైతు ప్రదర్శన క్షేత్రం ద్వారా వివరించారు. కౌలు రైతు సంఘం అధ్యక్షులు తపాల అస్రఫ్ అలీ, వ్యవసాయ సిబ్బందిఎస్‌రవిగౌడ్, ఎన్‌శంకర్‌నాయక్, డి సావిత్రిబాయి, రైతులు పాల్గొన్నారు.

శోభానాగిరెడ్డి సేవలు చిరస్మరణీయం

విశాలాంధ్ర - చాగలమర్రి : ఆళ్ళగడ్డ నియోజకవర్గానికి దివంగత ఎమ్మెల్యే భూమా శోభానాగిరెడ్డి చేసిన అభివృద్ధి,సేవలు చిరస్మరణీయమని టిడిపి రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు ముల్లా అన్సర్‌బాష కొనియాడారు.చాగలమర్రి పట్టణంలోని పాతబస్టాండు టిడిపి కార్యాలయంలో దివంగత ఎమ్మెల్యే భూమా శోభానాగిరెడ్డి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం ఆమె సేవలను పలువురు టిడిపి నాయకులు స్మరించారు.కార్యక్రమంలో టిఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి గుత్తి నర్సింహులు,నంద్యాల జిల్లా మైనార్టీ సెల్ ఇన్‌చార్జ్ కొలిమి హుసేన్‌వలి,షరీఫ్,నంద్యాల జిల్లా బిసి సెల్ ఇన్‌చార్జ్ సల్లా నాగరాజు,మౌళాలి,ఖలీల్,మాజీ జడ్పీటీసీ రామసుబ్బయ్య, నారాయణరెడ్డి, శ్యాబుల్, నాగశేషు,రమేష్,గఫార్, మహబూబ్‌భాష, ఓబులేసు,సోను,వీరంరెడ్డి బాస్కరెడ్డి,మాబులాల్,బషీర్,లక్ష్మీ నారాయణగౌడ్,రామతీర్థం,టైలర్ ఖాధర్,వళి, రాజేష్, ఖాజా,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజలకు వైద్యం అందకుండా చేస్తున్న సూపరింటెండెంట్

విశాలాంధ్ర - నంద్యాల : పేద ప్రజలకు వైద్యం అందకుండా చేస్తున్న హాస్పిటల్ సూపరింటెండెంట్ ప్రసాద్ రావును సాగనంపండని ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఎఐవైఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి నాగరాముడు మాట్లాడుతూ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న వైద్యుల నిర్లక్ష్యంపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు వైద్యం అందించకుండా కాలయాపన చేయడం జరుగుతుందని,డాక్టర్లు ఉదయం 9గంటల నుండి విధులు నిర్వహించాల్సిన డాక్టర్లు మధ్యాహం ఒకటి దాటితే వాళ్ల ప్రయాణం సొంత క్లినిక్ల వైపు వెళుతున్నదని ఆరోపించారు. ఒక్కో డాక్టర్ నెలకు లక్షల రూపాయలు జీతం తీసుకుంటూ గర్భిణీ స్త్రీలను కూడా సరిగ్గా పట్టించుకోకుండా, రాత్రి సమయంలో వారిని భయాందోళనలకు గురి చేస్తూ వాళ్ళు పెట్టుకుని సొంత క్లినిక్ లకు రెఫర్ చేసుకుంటూ వేలాది రూపాయలను వసూలు చేసుకోవడం కరెక్టు కాదని హెచ్చరించారు. కాబట్టి తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి విచారణ చేపట్టి వాటికి సంబంధించిన డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. స్పందించిన జిల్లా కలెక్టర్ తక్షణమే హాస్పిటల్‌లో పనిచేస్తున్న డాక్టర్ల పైన విచారణ చేపడతానని హామీ ఇచ్చారు. ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు రవి పాల్గొనడం జరిగింది.

పోరాటాలకు సిద్ధం కావాలి

విశాలాంధ్ర-డోన్ : దళిత హక్కుల పోరాట సమితి నూతన బాడిని ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. సోమవారం నక్కి రామన్న భవన్‌లో డిహెచ్ పియస్ సమావేశం మధు అధ్యక్షతన వహించగా ముఖ్య అతిథులుగా జిల్లా నాయకులు ప్రభాకర్, సీపీఐ మండల కార్యదర్శి ఎస్.పులి శేఖర్, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి అబ్బాస్‌లు హాజరయ్యారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి డిహెచ్పిఎస్ జిల్లా నాయకులు ప్రభాకర్, సీపీఐ మండల కార్యదర్శి ఎస్ పులి శేఖర్, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి అబ్బాసులు మాట్లాడుతూ దళితులపై జరుగుతున్న అక్రమాలు అన్యాయాలపై ప్రశ్నించడానికి దళిత కుల పోరాట సమితి డి హెచ్ పిఎస్ ఆధ్వర్యంలో పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. నూతన డోన్ మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది.డి హెచ్ పియస్ నూతన కమిటీ అధ్యక్షులుగా కామగానిగుంట రామాంజనేయులు, కార్యదర్శిగా ఎం మధులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది 20 మందిని కమిటీ సభ్యులుగా తీర్మానం చేశారు.

టీడీపీ కోసం ఎన్నో త్యాగాలు చేశాం

విశాలాంధ్ర - డోన్ రూరల్ : టీడీపీ ఇన్చార్జి సుబ్బారెడ్డి మాటలు విని పార్టీని నుండి సస్పెండ్ చేయడం తగదని టీడీపీ మరో వర్గం మండిపడ్డారు. ఇంచార్జి ఏ పార్టీలోకి వెళ్లినా నేతలకు వెన్నుపోటు పోవడం ఇన్చార్జికి మామూలే నని నాయకులు అభిప్రాయపడ్డారు. టీడీపీ లో ఇంచార్జిగా ఉంటూ... వైసీపీకి కోవర్టుగా పనిచేస్తూ... మైన్స్, వైన్స్ నడిపించు కున్నారని ఆరోపించారు. టీడీపీ ఆవిర్భావం నుంచి పార్టీ నమ్ముకుని టీడీపీ కోసం ఎన్నో త్యాగాలు చేశామని,అలాంటిది పార్టీ నుండి మమ్మల్ని ఎలా సస్పెండ్ చేస్తారని కేశన్న గౌడ్, ప్యాపిలి శ్రీనివాసులు అన్నారు. స్థానిక మదు ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మొదటి నుండి టీడీపీలో ఉండి పార్టీకి సేవ చేసిన వారికి తీవ్రమైన అన్యాయం జరుగుతుందన్నారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు కూడా ఎటువంటి భూకబ్జాలకు, మట్కా దొంగసారా వంటి అక్రమాలకు పాల్పడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థి అని చెప్పుకుంటున్న సుబ్బారెడ్డి తన స్వగ్రామం ధర్మారంలో తమ సోదర సమానుడైన సంజీవుని మీద ఏ ఎన్నికలలోనైన గెలవాలని సవాల్ విసిరారు. కెయి ప్రభాకర్, కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి మాత్రమే బుగ్గనకు సమానమైన అభ్యర్థులని తెలిపారు. ప్యాపిలి శ్రీను మాట్లాడుతూ పార్టీ కోసం రక్తసంబంధీ కులను సైతం పోగొట్టుకున్న చరిత్ర తమదని, పార్టీలు మారకుండా ఎన్నో సంవత్సరాల నుండి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తే ఒక పార్టీలో స్థిరంగా ఉండకుండా పార్టీలు మారుతూ నిన్నగాక మొన్న పార్టీలోకి వచ్చి తమను విమర్శించడం సంస్కారం కాదని దుయ్యబట్టారు. డోన్ నియోజకవర్గంలో కోట్ల, కేయి కుటుంబాలకు ప్రజాధారణ ఎప్పటికీ ఉంటుందని తెలిపారు.ఇంచార్జి పై చంద్రబాబు నాయుడు, అచ్చెన్నాయుడుకు ఫిర్యాదు చేస్తామని వెల్లడించారు. మాజీ జడ్పీటీసీ శేషఫణి గౌడ్,టిడిపి నేతలు ఫణిరాజ్,చంద్రపల్లీ ఆచారి, చిట్యాల మద్దయ్య,సుదీశ్, భూమా నాగన్న,అలెబాద్ పరమేష్, మల్లికార్జున, కోచెర్వు మల్లికార్జున, యపదిన్నె రంగన్న, గోసానిపల్లి శ్రీరాములు, ఉడుములపాడు ఆదినారాయణ,అరవింద్, కిరణ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి మృతి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన పాఠశాల సిబ్బంది సస్పెన్స్

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా : మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువు తున్న నాగేష్ బావి దగ్గరికి ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందాడు. విద్యార్థి మృతి పట్ల నిర్లక్ష్యం వ్యవహరించిన కళాశాల ప్రిన్సిపల్ రాజు, పీఈటీ లక్ష్మీకాంత్ రెడ్డి, పార్ట్ టైం హిందీ పండిత్ పార్థసారథి, సెక్యూరిటీ గార్డ్స్‌ను సస్పెండ్ చేసినట్లు డిసిఓ శ్రీదేవి తెలిపారు. ఈ సందర్భంగా అడిషనల్ సెక్రెటరీ యోగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థి మృతి చెందిన చాలా బాధాకరమైన విషయమని వారి కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటామని వారు భరోసా ఇచ్చారు. విద్యార్థి మృతి విషయమై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి వారి కుటుంబానికి అన్ని విదకాలుగా సహాయ సహకారాలు చేస్తామని ఆయన తెలిపారు. అదేవిధంగా తల్లిదండ్రులు పిల్లలకు తగు జాగ్రత్తలు చెప్పి సలహాలు ఇవ్వాలని వారు తెలిపారు. అనంతరం విద్యార్థి తల్లిదండ్రులు స్థానిక పోలీస్ స్టేషన్లో పాఠశాల ప్రిన్సిపాల్ రాజు, ఫిజికల్ డైరెక్టర్ గంగాధర్, కేర్ టేకర్ ఏసేపు, హాస్టల్ వార్డెన్ గిరిధర్‌ల పైన ఫిర్యాదు చేశారు. ఎస్సై వెంకటసుబ్బయ్య వీరిపై కేసు నమోదు చేసి నమోదు చేస్తున్నట్లు ఎస్సై వెంకటసుబ్బయ్య తెలిపారు.

ప్రసవాలు అంటే చులకన ఎందుకు...?

విశాలాంధ్ర - అవుకు : నవ మాసాలు మోసి ఎన్నో భయంకరమైన నొప్పులను భరించి ఈ ప్రపంచంలోనికి మరో ప్రాణాన్ని తీసుకువచ్చే మరో దేవతే మహిళ. అలాంటి మహిళ ప్రసవవేదనతో శుక్రవారం రాత్రి ఓవైపు ఉరుములు మెరుపులు మరోవైపు జోరుగా కురుస్తున్న వానలో అవుకు ప్రభుత్వ ఆసుపత్రికి రాగా సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. స్వర్గీయ శాసనమండలి సభ్యులు చల్లా రామ కృష్ణారెడ్డి అవుకు మండల ప్రజల కోసం మెరుగైన వైద్యం అందించాలన్న లక్ష్యంతో అవుకు పట్టణంలో 30 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేశారు. ఆయన తనయుడు స్వర్గీయ శాసనమండలి సభ్యులు చల్లా భగీరథ్ రెడ్డి, బనగానపల్లి శాసనసభ్యుడు కాటసాని రామిరెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి పై ప్రత్యేక శ్రద్ధ చూపి ప్రసవాలు జరిగేలాగా సిబ్బందిని ఏర్పాటు చేసి అందుకు అవసరమయ్యే పరికరాలను సమకూర్చారు. అయితే ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యంతో వారి ఆశయాలకు తూట్లు పొడుస్తున్నారు. వివరాలను వెళితే అవుకు పట్టణానికి చెందిన నెలలు నిండిన మహిళ శుక్రవారం రాత్రి ఉరుములు మెరుపులతో కూడిన వర్షంలో ఆమె భర్త, బంధువులు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చారు. ఆమెను పరీక్షించిన సిబ్బంది ప్రసవానికి ఇంకా రెండు రోజులు పడుతుందని తాపీగా సమాధానం చెప్పి ఒక బెడ్డును కేటాయించారు. కానీ సమయం గడిచే కొద్దీ మహిళకు నొప్పులు అధికం కావడంతో ఆ మహిళ భర్త సిబ్బందికి పలుమార్లు సమా చారం ఇచ్చినా ప్రసవం ఎప్పుడు జరుగుతుందో మాకు తెలియదా అంటూ కోపగించుకున్నారు. అయితే కొద్దిసే పటికి మహిళ ప్రసవించిన విషయాన్ని భర్త సిబ్బందికి తెలపడంతో తాపీగా వచ్చిన సిబ్బంది మిగిలిన కార్యక్రమాన్ని పూర్తి చేశారు. ఏదైనా సమస్య జరిగి ఉంటే ఎలా అని సకాలంలో స్పందించని సిబ్బందిపై మహిళ భర్త ఆగ్రహం వ్యక్తం చేశారు. పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సదుపాయాలను కల్పిస్తున్నప్పటికీ ఇలాంటి వారి వలన ఆ సదుపాయాల ప్రజలకు చేరడం లేదని, రాబోయే రోజుల్లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను మండల ప్రజలు కోరుతున్నారు.

కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎండగడతాం

విశాలాంధ్ర - బనగానపల్లి : సీపీఐ జాతీయ పిలుపులో భాగంగా బనగానపల్లె పట్టణంలో బనగానపల్లి సీపీఐ 10వ రోజు గర్ల్స్ హై స్కూల్ ప్రాంతంలోప్రచార బేరి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఇంటింటికి షాప్ షాప్ తిరుగుతు కేంద్రము అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాలని ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి సుబ్బారెడ్డి, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి నంద్యాల జిల్లా కార్యదర్శి శివయ్య ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి శివ,బాలకృష్ణ,గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు కాలంగి రాముడు, శివనాగయ్య, రవి,ఏఐటీయూసీ నాయకులు కుళ్లాయి స్వామి, నాగ ఆంజనేయులు, శివ, శివన్న, ఖాదర్ బాషా, గఫార్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల దినోత్సవాన్ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర- ప్యాపిలి : ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడేను జయప్రదం చేయాలని సీపీఐ, ఏఐటీయూసీ నాయకుల సమావేశం ప్యాపిలి పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో హమాలి, ఆటో, నాయకులతో సమావేశం నిర్వహించారు. సోమవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రాధాకృష్ణ, సీపీఐ మండల కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కార్మికులను ఏకం చేసే పండగ మేడేను ఘనంగా నిర్వహించాలని వారు పిలుపుని వ్వడం జరిగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల మీద వారికి రావాల్సిన చట్టాల మీద నిర్లక్ష్యం వహిస్తున్నారని వారు మండి పడ్డారు. ఈ ప్రభుత్వాలపైన తిరుగుబాటును చేసే విధంగా మరొక కార్మికుల ఉద్యమాన్ని తీర్చి దిద్దే విధంగా మేడే కార్యక్రమంలో పాల్గొనే విజయంతం చేయాలన్నారు. ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి సూర్య ప్రతాప్ సీపీఐ నాయకులు గోవిందు, కార్మికులు,హమాలి,రిక్షాయూనియన్‌నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థి మృతికి నిర్లక్ష్యంగా వ్యవహరించిన సిబ్బందిని సస్పెండ్ చేయాలి

విశాలాంధ్ర - జూపాడు బంగ్లా : మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ గురుకుల పాఠశాలలో దీన్నే దేవరపాడు గ్రామానికి తొమ్మిదో తరగతి చదువుతున్న మాదిగ నాగేష్ అనే విద్యార్థి ఆదివారం బావి దగ్గరకు ఈతకి వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందాడు. నిర్లక్ష్య కారణంగా విద్యార్థి మృతికి కారకు లైన సంబంధిత అది కారుల పై తక్షణమే చర్యలు తీసుకోని, విద్యార్థి కుటుంబా నికి న్యాయం చేయాలని సీపీఐ నాయకులు రమేష్ బాబు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, దిలీఫ్‌రాజు కోరారు. సీపీఐ నాయకులు ఎం రమేష్ బాబు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతూ గురుకుల పాఠశాల సిబ్బంది విధుల లో నిర్లక్ష్యం వహిస్తున్నారని వారన్నారు. మృతి చెందిన విద్యార్థి నగేష్ కుటుంబానికి తక్షణమే ప్రభుత్వం 50లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని అలాగే ఐదు ఎకరాల పొలం ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. విద్యార్థి మృతికి నిర్లక్ష్యంగా వ్యవహరించిన సిబ్బందిపై అధికారులపై తక్షణమే కఠినమైన చర్యలు తీసుకొని వారిని సస్పెండ్ చేయాలని వారన్నారు.పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి పాఠశాలకు చుట్టూ ప్రహరీ గోడను కూడా ఎత్తు పెంచాలని వారు అన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారు లపై తీసుకోవాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.విద్యార్థి సంఘం నాయకులు మద్రి స్వామి, దినేష్ ,కిరణ్ కుమార్, రంగస్వామి, శివ తదితరులు పాల్గొన్నారు.

ప్యాపిలి : నిన్నటి రోజున నంద్యాల జిల్లా నందికొట్కూరు గ్రామంలోని గురుకుల పాఠశాలలో 9వ తరగతి విద్యార్థి చావుకు కారణమైన వారిపైన క్రిమినల్ కేసులు నమోదు చేసి విద్యార్థి కుటుంబాన్ని ఆదుకోవాలని ఏఐఎస్ ఎఫ్ నంద్యాల జిల్లా సహాయ కార్యదర్శి సూర్య ప్రతాప్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం విలేకరుల సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి సూర్య ప్రతాప్, ఎఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి శివ కిషోర్ మాట్లాడుతూ కర్నూలు మండలం దిన్నేదేవరపాడుకు చెందిన రామకృష్ణ,ఐశ్వర్య పెద్ద కుమారుడు నగేష్ స్థానిక నందికొట్కూరు నియోజకవర్గం జూపాడు బంగ్లా మండలంలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. వారిని విధుల నుంచి తొలగించి వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా విద్యార్థి తల్లిదండ్రులను, వారి కుటుంబానికి 20 లక్షల ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా వారు కోరారు, లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యం లోపెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. రాకేష్, పవన్ కుమార్, శశికుమార్, ఓబులేసు పాల్గొన్నారు.

13.50 లక్షలతో నూతన సిసి రోడ్డు

విశాలాంధ్ర - నంద్యాల : మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు సరస్వతీనగర్లో 13.50 లక్షల రూపాయలతో గడపగడపకు మన ప్రభుత్వం నిధుల ద్వారా సీసీ రోడ్డు, కల్వర్ట్ లను సోమవారం నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ప్రారంభించారు.వార్డు కౌన్సిలర్ ఆళ్లగడ్డ విమలమ్మ, వైసీపీ నాయకుడు సోమశేఖర్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పైలాన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శిల్పా మాట్లాడుతూ సిఎం జగన్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో స్థానికంగా ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. తమ సమస్యలను అడిగిన వెంటనే పరిష్కరించిన ఎమ్మెల్యేకు స్థానిక ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ షేక్ మాబునిసా, వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పాంషావలి, మున్సిపల్ అధికారులు, వైసీపీ నాయకులు దేశం సుధాకర్ రెడ్డి స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

మోడీ, జగన్‌లు రాయలసీమకు రాహు కేతువులు

విశాలాంధ్ర - శిరివెళ్ల : కర్ణాటకలో ఎగువ భద్ర ప్రాజెక్టు నిర్మాణంతో రాయలసీమ ప్రాంతం ఎడారి పాలవుతుందని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ మీడియా చైర్మన్ డాక్టర్ తులసి రెడ్డి తెలిపారు.అనంతరం గోవింద పల్లె సింధు వేర్హౌస్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తులసి రెడ్డి మాట్లాడుతూ బచావత్ ట్రిబునల్ అవార్డు ప్రకారం ఏపీకి రావాల్సిన నీటి వాటా సక్రమంగా రావడంలేదని ఎగువ భద్ర నిర్మించడం వల్ల మరింత అన్యాయం జరుగుతుందని తెలిపారు.ఎగువ భద్ర ప్రాజెక్టుకు నికర జలాలు కేటాయింపు లేనప్పటికీ మోడీ ప్రభుత్వం దీనిని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించడం సరికాదని ఘాటుగా విమర్శించారు.ఎగువ భద్ర ప్రాజెక్టు పూర్తి అయితే దిగువన ఉన్న రాయలసీమలోని ఎల్ ఎల్ సి, హెచ్ సీ ఎల్, కే సీ కెనాల్ ప్రాజెక్టులకు ఒక చుక్క నీరు కూడా రాదని తెలిపారు.దీంతో రాయలసీమ ఎడారి ప్రాంతం కావడం బాధాకరమని ఆయన తెలిపారు.రాయలసీమ ప్రాంతంనికు ప్రమాదం ముంచుకొస్తుందని, ఈ ప్రాంతానికి చెందిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిమ్మకు నీరెత్తినట్లుగా ఉండడం రాష్ట్ర ప్రజలు దురదృష్టమని తెలిపారు.ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇద్దరు రాయలసీమ ప్రాంతానికి రాహుకేతువులుగా మారారని ఆయన ధ్వజమెత్తారు. గండ్రేవుల రిజర్వాయర్ ను జాతీయ ప్రాజెక్టు గా గుర్తించి, నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ వేసి వాదనలు వినిపించే ఎగువ భద్ర ప్రాజెక్టు నిర్మాణాన్ని నిలుపుదల చేయించాలని తులసి రెడ్డి ప్రభుత్వాన్నికి సూచించారు.ఆళ్ళగడ్డ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పుల్లయ్య మాట్లాడుతూ గండ్రేవుల రిజర్వాయర్‌ను జాతీయ ప్రాజెక్ట్ గా గుర్తించకపోతే జగన్ రాయలసీమ ద్రోహిగా చరిత్రలో నిలిచిపోతారన్నారు.ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు సికిందర్ బట్టు, శిరివెళ్ల మండల అధ్యక్షుడు నరసింహుడు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.



కామ్రేడ్ మండ్ల సుబ్బారెడ్డి వర్ధంతి

విశాలాంధ్ర- వెలుగోడు : రైతాంగ పోరాటం, తెలుగు గంగ కార్మికుల ఉద్యోగ భద్రత కొరకు భూస్వామ్య వ్యతిరేక పోరాటం చేసిన కామ్రేడ్ మండ్ల సుబ్బారెడ్డి చిరస్మరణీయుడు. ఆయన వెలుగోడు నివాసి కావడం ప్రజలు చేసుకున్న అదృష్టం. మండ్ల సుబ్బారెడ్డి 23 వ వర్ధంతి కార్యక్రమాన్ని వెలుగోడు పట్టణంలో ని చంద్ర పుల్లారెడ్డి నగర్‌లో మండ్ల సుబ్బారెడ్డి స్తూపం వద్ద సోమవారం ఘనంగానిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.ఆయన చేసిన సేవలను కొనియాడారు.కామ్రేడ్ రామ సుబ్బారెడ్డి, తెలుగుగంగ సిబ్బంది, బి.సురేష్, వీరభద్రుడు,మల్లేష్,యల్లారెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి పనులు ప్రారంభం

విశాలాంధ్ర - శిరివెళ్ల : గ్రామ పరిధిలోని పంట కాలువల మరమ్మత్తులు చేసేందుకు ఉపాధి హామీ పనులలో భాగంగా పంట కాలువల మరమ్మతులు పూర్తి చేసేందుకు నిర్దేశించిన పనులను ఆయన సోమవారం ప్రారంభిం చారు. గత వారం క్రితంగ్రామంలోని సాగు భూముల్లో రబి పంట పొలాలు ఉన్నందున పనులు కల్పించేందుకు ఆలస్యం అయ్యిందన్నారు. ఒకవైపు గ్రామంలో వ్యవసాయ పనులు చివరి దశకు వచ్చాయన్నారు.వెంకటాపురం గ్రామంలో జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ సూచించారు. సచివాలయ కన్వీనర్ పి తిరుపతి రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ రమణారెడ్డి, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్, మేటీలు, గ్రామ ప్రముఖులు, కూలీలు, పాల్గొన్నారు.

బొలెరో, బైక్‌ఢీ... ఒకరు మృతి

విశాలాంధ్ర - మహానంది : నంద్యాల మహానంది రహదారిలో సోమవారం ఉదయం బొలెరో వాహనం ఎదురుగా వస్తున్న మోటార్ బైకును ఢీకొంది. ఈ ప్రమాదంలో బైకపై ప్రయాణిస్తున్న మహానంది మండలం బొల్లవరం గ్రామానికి చెందిన సురేష్(28) మృతి చెందాడు అలాగే మోటార్ బైక్ పై ఉన్న తమ్మడపల్లికి చెందిన దక్కముని తీవరంగా గాయపడ్డాడు చికిత్స నిమిత్తం స్థానికులు నంద్యాల ఆసుపత్రికి తరలించారు అక్కడ ముని పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు నంద్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలి

విశాలాంధ్ర-డోన్ : రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చిన... గెలుపే లక్ష్యంగా ఉండాలని డోన్ నియోజకవర్గ వైసీపీ పరిశీలకులు మురళీధర్ రెడ్డి అన్నారు. సోమవారం డోన్ పట్టణంలోని మంత్రి బుగ్గన స్వగృహంలో ఆయన విలేకరుల సమా వేశం నిర్వహించారు.ఆయన మాట్లాడు తూ జగన్ అన్న భవిష్యత్తు ద్వారా ప్రతి ఇంటికి జగనన్న ప్రభుత్వ పథకాల అవశ్యకతపై వివరించాల్సిన అవసరం ఉందన్నారు.రాష్ట్రంలో కుటుంబాలను 100% సందర్శించడమే దీని లక్ష్యమన్నారు. కుల,మత, వర్గ, వివక్ష లేకుండా ప్రతిపక్షాలు బలంగా ఉన్నాయని భావించే ప్రాంతాలపై దృష్టి సారించి ప్రజలకు మన పార్టీ గురించి వివరించాల్సిన అవసరం ఉందన్నారు. ఎంపీపీ రాజశేఖర్ రెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పోస్ట్ ప్రసాదు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం పెరుగుతుందన్నారు.వైసిపి బేతంచెర్ల కన్వీనర్ తిరుమలేశ్వర్ రెడ్డి, ప్యాపిలి మండల కన్వీనర్ బోరా మల్లికార్జున్ రెడ్డి, వైసిపి నాయకులు జకీర్ హుస్సేన్, ఓబులాపురం మదన్, పాలుట్ల రఘురాం, పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, SREERAM RAJESHWARI (Old Name) W/o BALUSA VENKATA SUNIL KUMAR, H. No.29-338H-H-10, Saraswathi Nagar, Tekke, Nandyal - 518501, Nandyal Dist. A.P., hereby state that I have changed my name from SREERAM RAJESHWARI (Old Name) to **BALUSA RAJESHWARI** (New Name) and known as **BALUSA RAJESHWARI.**

విశాలాంధ్ర కర్నూలు

www.visalaandhra.com

కర్నూలు, మంగళవారం 25, ఏప్రిల్ 2023

ఈతకెళ్లి బాలుడు మృతి

విశాలాంధ్ర - దేవనకొండ : తోటి పిల్లలతోపాటు ఈతకు వెళ్ళి పూడులో ఇరుకొని బాలుడు మృతి చెందిన ఘటన మండల పరిధిలోని కుంకనూరు లో చోటుచేసుకొంది.గ్రామస్తుల తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన బంకు. రామప్ప రెండవ కుమారుడు సురేష్(16) తొటి మిత్రులతో కలసి గ్రామసమీపన వున్న నీటికుంట వద్దకు ఈతకు వెళ్ళడం జరిగింది. కుంట లోతు తక్కువగా వుండటంతో ఈదేందుకు వెళ్ళిన్నప్పుడు కుంట అడుగుబాగం పూడులో చిక్కుకున్నాడు. ఎంతసేపటికి సురేష్ రాకపోవడంతో తోటి మిత్రులు వెతికి బయటకు తీశారు.పరిస్థితి ఆందోళనకరంగా వుండటంతో కర్నూలుకు తరలిస్తుండగా మార్గ మద్యంలో మృతిచెందిన్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. సురేష్ పదోతరగతి పూర్తి చేసి వేసవి సెలవులో ప్రమాదం జరిగింది.బాలుడు మృతిచెందడంతో కుటుంబసభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు.

ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విత్తనాలను విక్రయించాలి

అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

మండల వ్యవసాయ అధికారి జి.మల్లేష్ కుమారు

విశాలాంధ్ర - సి.బెళగల్ : ప్రభుత్వం నిర్ణయించిన ఎమ్మార్పీ ధరలకే దుకాణాలయజమానులు రైతులకు విత్తనాలను మరియు ఎరువులు అలాగే పురుగుమందులను విక్రయించాలని అలాకాకుండా అధిక ధరలకు విక్రయిస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన సి.బెళగల్ లోని మన గ్రోమోర్, నాగసాయి, విశ్వజిత్ దుకాణాలను వ్యవసాయ అధికారి తనిఖీ నిర్వహించి రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాణ్యమైన విత్తనాలు, పురుగు మందులు, ఎరువులను రైతులకు అందించాలని అలాగే ఎమ్మార్పీ ధరల కన్నా ఎక్కువగా అమ్మేటువంటి దుకాణాలవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అలాగే ఎవరైనా లూజు పత్తి విత్తనాలను విక్రయిస్తే అటువంటి వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. రైతులు ఎవరైనా సరే మీరు కొన్నటువంటి వాటికి తప్పకుండా దుకాణాదారులను అడిగి రసీదు తీసుకోవాలని ఆయన రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది డీలర్లు పాల్గొన్నారు.

స్పందనతో సమస్యల పరిష్కారం

విశాలాంధ్ర-చిప్పగిరి: గ్రామాలలో నెలకొన్న సమస్యలు స్పందన కార్యక్రమంతో పరిష్కరించుకోవాలని మండల తాసిల్దార్ లక్ష్మీనారాయణ తెలిపారు. సోమవారం మండల కేంద్రమైన చిప్పగిరి తాసిల్దార్ కార్యాలయం నందు స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఏవైనా చిన్న చిన్న సమస్యలు ఉంటే స్పందనలో తమ దృష్టికి తీసుకొని వచ్చి పరిష్కరించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుధాకర్ రాజు, తెలుగు ఏపీఎం నాగార్జున, విద్యుత్ ఏఈ ఉలితప్ప, వ్యవసాయ విస్తరణ అధికారిని రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

విశాలాంధ్ర - కర్నూల్ సిటీ : స్థానిక జి పుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాల మరియు రవీంద్ర మహిళా ఇంజనీరింగ్ కళాశాలల్లో సోమవారం నాయకత్వ లక్షణాల ఆవశ్యకతపై ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రముఖ సైంటిస్ట్ డాక్టర్ యు చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా మనలోని నైపుణ్యాలను పెంచుకోవాలని, సాంకేతిక పురోగతిలో అధునాతన రీతుల్ని గమనించినప్పుడే గ్లోబల్ స్థాయిలో రాణించగలరు. ప్రత్యన్ టెక్నాలజీస్ ముఖ్య కార్యనిర్వాణా అధికారి సుబ్రహ్మణ్యం శివకుమార్ మాట్లాడుతూ నైపుణ్య అభివృద్ధి, ప్రాబ్లం సాల్వింగ్ సామర్థ్యం గురించి వివరించారు. కార్యక్రమంలో ముఖ్య సాంకేతిక అధికారి కృష్ణ కుమార్, కళాశాలల చైర్మన్ జీవీఎం మోహన్ కుమార్, కళాశాలల స్పెషలాఫీసర్ పాండు రంగయ్య, శ్రీనివాసులు, శ్రీనివాసు మూర్తి తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్య పరిష్కరించండి

విశాలాంధ్ర - గూడూరు : మున్సిపాలిటీ పరిధిలో నీటి సమస్య తీవ్రంగా ఉందని పేరుకేమో గొప్పగా ఊరు మాత్రం దిబ్బగా మారిందని విమర్శించారు. ప్రజా ప్రతినిధులు అధికారులు వెంటనే సమస్యను పరిష్కరించి పట్టణ ప్రజలకు ఊరట కల్పించాలని తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు సోమవారం గూడూరు మున్సిపల్ కార్యాలయంలో ఇంఛార్జ్ కమిషనర్ రవి కుమార్, చైర్మన్ జులపాల వెంకటేశ్వర్లకు వినతిపత్రాన్ని అందజేశారు..ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు బుద్దంగలి,రేమాట సురేష్,కోడుమూరు షాషావలి మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం మరియు శ్రీ తిమ్మగురుడు స్వామి జాతరకు పట్టణ ప్రజలు తీవ్రమైన నీటి కష్టాలను ఎదుర్కొన్నారని ఎనిమిది రోజులు గడిచిన ఇప్పటికి నీటి సమస్యకు పరిష్కారం రాలేదని వాపోయారు. వేసవికాలం వచ్చిందంటే గూడూరు పట్టణంలో ప్రతి ఏడాది నీటి సమస్య ఉత్పన్నమవుతుందని ఈ సమస్యను పరిష్కరించి పట్టణవాసుల నీటి కష్టాలను తీర్చాలని లేని పక్షంలో మున్సిపల్ కార్యాలయం ముట్టడి చేసి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

సమస్యల పరిష్కారానికి కృషి

విశాలాంధ్ర - హొళగుంద : గ్రామపంచాయతీ ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని గ్రామ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ అన్నారు .జాతీయ గ్రామపంచాయతీ దినోత్సవం సందర్భంగా సోమ వారం పంచాయతీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు త్రాగునీరు విద్యుత్ వీధి దీపాల సౌకర్యం కల్పించామనిఅలాగే పారిశుద్ధ్యం లోపించకుండా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామ సుందరీ కరణకు ప్రజలు ఎక్కడంటే అక్కడ చెత్త వేయకుండా చెత్తబుట్టలో వేసి చెత్త బండిలో వేస్తే పారిశుద్ధ్య సిబ్బంది ద్వారా డంప్ యార్డ్ కు చెత్తను తరలిస్తామని అన్నారు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం వారి సోదరులు గుమ్మనూరు శ్రీనివాసులు, గుమ్మనూరు నారాయణస్వామి ఆధ్వర్యంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. సమావేశంలో సర్పంచ్ రంగమ్మ తనయుడు పంప వార్డు మెంబర్లు సచివాల సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మోడీని గద్దె దింపుదాం

విశాలాంధ్ర - పత్తికొండ : కార్పొరేట్ అనుకూల మోడీని గద్దె దింపి ప్రజాస్వామ్య పరిరక్షణకు పార్టీలకతీతంగా అందరం కలిసి ముందడుగు వేద్దామని ఉమ్మడి కర్నూలు జిల్లా సీపీఐ మాజీ జిల్లా కార్యదర్శి పి.భీమ లింగప్ప,సిపిఐ మండల కార్యదర్శి డి.రాజాసాహెబ్, సిపిఎం మండల కార్యదర్శి రంగారెడ్డి లు పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం స్థానిక చదువుల రామయ్య భవనంలో వామపక్ష నాయకులు ప్రచార బేరి బహిరంగ సభ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మతోన్మాద మోడీని సాగనంపుదాం-కార్పొరేట్ అనుకూల ఆర్థిక విధానాలను ఓడిద్దాం పిలుపునిచ్చారు. మన రాష్ట్రానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న ద్రోహం అంతా ఇంత కాదని, ఏపీకి ప్రత్యేక హెూదా, విభజన హామీలు అమలు ఏమాత్రం నెరవేర్చకపోగా, విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పేందుకు పూనుకోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఈనెల 26న పత్తికొండలో భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని, ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి. రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ లు హాజరవుతారని తెలిపారు. వామపక్ష పార్టీల నాయకులు బహిరంగ సభ విజయవంతానికి కృషి చేయాలని, పార్టీలకతీతంగా అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సీపీఐ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, సీపీఎం నాయకులు దస్తగిరి,సీపీఐ, ప్రజా సంఘాల నాయకులు రంగన్న, మాదన్న, సుంకన్న, నరసింహులు, నాగిరెడ్డి పాల్గొన్నారు.

పెద్దకడబూరు :కేంద్రానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కొమ్ము కాస్తున్నారని సీపీఐ మండల కార్యదర్శి వీరేష్, సీపీఎం మండల కార్యదర్శి తిక్కన్న, రైతు సంఘం జిల్లా కార్య వర్గ సభ్యులు పరమేష్ విమర్శించారు. సోమవారం మండల పరిధిలోని చిన్నకడబూరు గ్రామంలో సీపీఐ, సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ ఆవరణంలో ప్రధాని మోడీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రచార భేరి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 25 మంది ఎంపీలను ఇస్తే, ప్రత్యేక హెూదా తెస్తానని ప్రగల్భాలు పలికి, గద్దె నెక్కినతర్వాత జగన్ కేంద్రం వద్ద మోకరిల్లుతున్నారని ఆరోపించారు. ఇటు రాష్టంలో జగన్ , అటు కేంద్రంలో మోడీ ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక నిర్ణయాలను తీసుకుంటూ ప్రజా ఆగ్రహానికి గురవుతున్నారని తెలిపారు. విభజన హామీలను నెరవేర్చడంలో బిజెపి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్లకు ధారాదత్తం చేస్తుందని ఆరోపించారు. అవినీతి పరుడు ప్రధాని అయితే దేశాన్ని మొత్తం తాకట్టు పెట్టడా నికి కూడా వెనుకాడని బిజెపి ప్రభుత్వాన్ని సాగనంపి, దేశాన్ని కాపాడుకుందామని పిలుపునిచ్చా రు. గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరసన్న, వీరేష్, తిక్కన్న, డోలు హనుమంతు, రామాంజనేయులు, ముద్ద రంగప్ప, రాముడు తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు : కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని వామపక్ష పార్టీల నాయకులు తెలిపారు సోమవారం ప్రచార బేరి కార్యక్రమంలో భాగంగా కృష్ణానగర్ అబ్బాస్ నగర్ హౌసింగ్ బోర్డు కాలనీ శ్రీరామ కాలనీ గుత్తి పెట్రోల్ బంక్ శరీన్ నగర్ ఏరియా బాలాజీ నగర్ శారద నగర్ రామకృష్ణ కాలనీ రామచంద్ర నగర్ లలో ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా కర్నూలు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ఎన్ రసూల్,కర్నూలు నగర సహాయ కార్యదర్శి, శ్రీనివాసరావు ,సిపిఎం న్యూ సిటీ కార్యదర్శి టి రాముడు గారు కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ సాయిబాబా కె సుధాకరప్ప మాట్లాడుతూ నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో నిరుద్యోగము మతోన్మాదం పెరగి పోయిందని తెలిపారు పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ నిత్యావసర వస్తువుల ధరలు పెంచి ప్రజలపై మోయలేని భారాలు వేస్తూ బడా పెట్టుబడిదారులకు రాయితీలు ఇస్తూ పేద ప్రజలను మరింత పేదలు గా చేస్తున్నారని తెలిపారు ప్రైవేటీకరణను ప్రోత్సహిస్తు ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా అమ్ముతున్నారని తెలిపారు .యువతకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఈ తొమ్మిది సంవత్సరాల కాలంలో 18 కోట్ల ఉద్యోగాలు ఎక్కడ ఇచ్చారని వారు ప్రశ్నించారు. దేశంలో మతోన్మాదం పెరిగి మత ఘర్షణలు చెలరేగుతున్న పట్టించుకునే నాధుడు లేడన్నారు. ప్రచార భేరి కార్యక్రమంలో భాగంగా 25వ

తేదీన కల్లూరు చెన్నమ్మ సర్కిల్లో సాయంత్రం 6 గంటలకు జరుగు బహిరంగ సభను జయప్రదం చేయాలని ప్రజలను కోరారు కార్యక్రమంలో నగర నాయకులు రామాంజనేయులు,సురేంద్ర ,మహేష్ ,శివ,నాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు , సిపిఎం నాయకులు జి ఏసు, లక్ష్మయ్య, అక్బర్ బాషా ,శ్రీనివాసులు, రవి, దేవేంద్ర ,వెంకటస్వామి, మహేంద్ర, లాజరు, రామ కృష్ణ రాజు ,లక్ష్మన్న ,హమాలి ఆటో యూనియన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

కోడుమూరు :మండలంలోని ముదుమలగుర్తి గ్రామంలో సీపీఐ,సీపీఎం ఆధ్వర్యంలో పెంచిన పెట్రోలు,డీజీలు,గ్యాస్,కరెంటు చార్జీలు,నిత్యవసర సరుకుల ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ పలు వార్డులలో ప్రచార బేరి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి రాజు,సిపిఎం మండల కార్యదర్శి గఫూర్ మియా,జీపు అసోసియేషన్ నాయకులు చిన్నరాముడు,సిఐటీయు నాయకులు వీరన్న,ఆటో యూనియన్ నాయకులు మధు,రైతు సంఘం నాయకులు నాగరాజు, సుంకన్న పాల్గొన్నారు.

దేవనకొండ రూరల్ : దేశాన్ని నరేంద్ర మోడీ ప్రభుత్వం నుండి కాపాడాలని కోరుతూ సీపీఐ -సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం దేవనకొండ మండలపరిధిలోనినల్లచెలిమల,గుడిమిరాళ్ల గ్రామంలో ప్రచార బేరి పాదయాత్ర నిర్వహించడాం జరిగిందని సీపీఐ సీపీఎం జిల్లా కార్యవర్గసభ్యులు కె.మద్దిలేటిశెట్టి, బి.వీరశేఖర్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రజా సమస్యల పరిష్కారం కోసం, పెంచిన పెట్రోల్,డీజిల్,గ్యాస్ సిలిండర్ ధరలు తగ్గించాలని, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ ఆపాలని,నిత్యావసర సరుకుల ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నల్లచెలిమల శాఖ కార్యదర్శి చాకలి బజారి, గుడిమిరల్ల శాఖ కార్యదర్శి భక్తతుకారం, సిపిఐ,సీపీఎం మండల నాయకులు..సూరి,బజారి, నరసింహులు,భుపేష్,పల్లేదొడ్డి నాగేష్ రాజు,పెద్ద రంగన్న, నాగరాజు,దుబ్బ నరసింహ, కిష్టన్న, లక్ష్మన్న, లక్ష్మణస్వామి, ఎర్రిస్వామి, రాజు,నగేష్, తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

విశాలాంధ్ర - కౌతాళం : ప్రతి విద్యార్థికి విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు నిర్మించుకోగలరని ప్రతిభ హై స్కూల్ కరస్పాండెంట్ సయ్యద్ దూద్ బాషా అన్నారు. గత నెల ఏప్రిల్ లో రైజింగ్ నాలెడ్జ్ అబాకాస్ ఒలంపియాడ్" ఆదోనిలో నిర్వహించిన డివిజన్ స్థాయి అబాకాస్ టెస్ట్ లో ప్రతిభ కనబరిచిన మూడు ,నాలుగు ,మరియు ఐదవ తరగతి విద్యార్థులకు మొదటి,ద్వితీయ ర్యాంకులను సాధించిన వారికి సోమవారం పాఠశాల యాజమాన్యం అభినందించి మెడల్స్,ధ్రువపత్రాలను అందజేశారు. అనంతరం సెక్రటరీ సయ్యద్ మైనుద్దీన్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి నైపుణ్యం ఉంటుందని క్రమశిక్షణ నైతిక విలువలతో సరైన మార్గంలో వెళ్ళినప్పుడే విద్యార్థులు అనుకునేది సాధించగలరని అప్పుడే భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగగలరని చిన్నారులకు అర్థమయ్యే విధంగా సూచించారు. ప్రధానోపాధ్యాయురాలు జ్ఞానేశ్వరి, గణిత ఉపాధ్యాయులు జయలక్ష్మి, రామలక్ష్మి, జ్ఞానేశ్వరి భీమేష్, పరమేష్, శ్రీనివాసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పంచాయతీ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర -ఎమ్మిగనూరు : మండల పరిధిలోని పెసలదీన్నే పంచాయతీ పరిధిలోని గార్లదిన్నె గ్రామంలో నూతనంగా బీసీ కాలనీలో సీసీ రోడ్డు డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టడం జరిగింది.గతంలో నిర్మాణం చేపట్టిన సిసి రోడ్డు కన్నా ఇప్పుడు వేసిన రోడ్డు మట్టిఎక్కువగా ఉన్నందున డ్రైనేజీలోకి వెళ్ళవలసినటువంటి నీరు రోడ్డుపైనే ఆగి ప్రజలు తిరగడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్న దుర్వాసన వెదజల్లుతా ఉన్న దని పంచాయతీ కార్యదర్శి దానమ్మకు అసిస్టెంట్ ఇంజనీర్ లక్ష్మన్నకు తెలియజేసిన ఏమాత్రం స్పందించడం లేదని ఈ విషయం పంచాయతీ ఏఈ శంకర్ ,మండల అభివృద్ధి అధికారి బంగారమ్మ ,తెలియజేసిన మాకు సంబంధం లేదు అంటూ తెలియజేస్తున్నారు .ఈ సందర్భంగా సీపీఐ నాయకులు సత్తెన్న ,తిమ్మ గురుడు, బాలరాజు వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రజలను ఇబ్బంది పాలు చేస్తే జిల్లా కలెక్టర్ డిపిఓ కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

పంచాయతీ కమిషనర్‌గా నియామకం

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : కర్నూల్ నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగంలో సూపరింటెండెంట్ గా పనిచేస్తున్న ఎస్. ప్రసాద్ గౌడ్ కు పదోన్నతి కల్పించి గూడూరు నగర పంచాయతీ కమిషనర్‌గా నియమిస్తూ కమిషనర్ అండ్ డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఇతరులు జారీ చేశారు. ఇక్కడ పనిచేస్తున్న జి శ్రీనివాసులు,గుత్తి మున్సిపాలిటీకి బదిలీ కావడంతో ఆయన స్థానంలో ఎస్. ప్రసాద్ గౌడ్‌కు కమిషనర్‌గా పూర్తిస్థాయి అడిషనల్ చార్జి బాధ్యతలు అప్పగిస్తూ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.

ఉత్తమ ఈఓఆర్‌డిగా ఎంపిక

విశాలాంధ్ర - వెల్దుర్తి : జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ సందర్భంగా జిల్లా పరిషత్ లో అవార్డులో భాగంగా వెల్దుర్తి మండలానికి చెందిన అధికారి ఈవో ఆర్ డి నరసింహులుకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సృజన గారి చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు అలాగే వెల్దుర్తి గ్రామపంచాయతీ నూరు శాతం టాక్స్ కలెక్షన్ చేసినందుకు ఇంకో ప్రశంస పత్రాన్ని అందుకున్నారు.

పంచాయతీరాజ్ దినోత్సవం

విశాలాంధ్ర - హాలహర్వి : మండల పరిధిలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు సోమవారము పంచాయతీరాజ్ దినోత్సవం జడ్పిటిసి ఎంపీడీవో ఆధ్వర్యంలో జరిగింది .ఈ సందర్భంగా జడ్పీటీసీ లింగప్ప మాట్లాడుతూ ఈరోజు చాలా మంచి రోజు గ్రామ పరిపాలన తామే సొంతంగా నిర్వహించుకోవా లని ఈ పంచాయతీరాజ్ ఆవిర్భవ దినోత్సవం గా ఈరోజు జరుపుకుంటున్నారు . ఎంపీడీవో మాట్లాడుతూ ఈరోజు గ్రామ పరిపాలన ఏర్పడిన రోజు అని గ్రామ సర్పంచ్ లే పరిపాలన చేసే రోజు అని ఆయన అన్నారు. మండల పరిధిలో ఉన్న గ్రామపంచాయతీలో కొన్ని పంచాయతీలకు అవార్డు సర్టిఫికెట్ ఎంపీడీవో సర్పంచులకు అందజేశారు. గ్రామపంచాయతీ సెక్రటరీ సర్పంచులు పాల్గొన్నారు.

వెల్దుర్తి : జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం లో భాగంగా సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో వెల్దుర్తి మండలం లోని మూడు ఉత్తమ గ్రామాలు పంచాయతీ లకు నాగలాపురం పిఎస్ నిర్మలకు , నరసాపురం పిఎస్ రహమత్ భాష ,లక్ష్మీనగరం పిఎస్ దేవమ్మకి ఎంపీడీవో శ్రీనివాసులు చేతులు మీదుగా పంచాయతీ కార్యదర్శులకు ఉత్తమ అవార్డులను అందజేశారు.

చిప్పగిరి : గ్రామ అభివృద్ధిలో గ్రామ సర్పంచ్ ఎంత కీలకమో వార్డు మెంబర్లు కూడా అంతే కీలకమని చిప్పగిరి గ్రామ పంచాయితీ కార్యదర్శి బాలన్న అన్నారు. సోమవారం చిప్పగిరి గ్రామ సచివాలయము నందు గ్రామ సర్పంచ్ గోవిందరాజులు ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలతో ఎన్నుకోబడిన గ్రామ వార్డు మెంబర్ అవార్డులోని సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ముందున్నప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయి అన్నారు. ముఖ్యముగా పరిపాలనలో ప్రతి శాఖకు ఒక్కొక్క అధికారి ఉన్నప్పటికీ అన్ని శాఖలతో అనుబంధం ఉన్న ఏకైక వ్యక్తి గ్రామ వాలంటీర్ నని కనుక గ్రామ వాలంటరీ ఆ 50 కుటుంబాలలో ఉన్న సమస్యలు తెలుసుకొని ఆయా శాఖలకు తెలియజేసినప్పుడే సమస్యలు పరిష్కారంతోపాటు గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ప్రభుత్వం ప్రజలకు అందజేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు తెలియజేస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలను చేరే వేయాల్సిన బాధ్యత గ్రామ వాలంటీర్ల పై ఉందన్నారు. గ్రామాల్లో ఏ సమస్య వచ్చినా గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకొని వచ్చి సమస్య పరిష్కారానికి కృషి చేయాలన్నారు. సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర - క్రిష్ణగిరి : పార్టీలకతీతంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను వైఎస్ఆర్ ప్రభుత్వం అందిస్తుందని పత్తికొండ శాసనసభ్యులు కంగాటి శ్రీదేవి అన్నారు. సోమవారం మండల పరిధిలోని తొగర్చేడు గ్రామంలో పాత్రికేయుల సమావేశం ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్నే మా భవిష్యత్తు పేరుతో మెగా పీపుల్స్ సర్వేను ప్రారంభించామన్నారు. 15రోజుల్లో 7లక్షల మంది వైసీపీ పార్టీ సైనికులు ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న ఇచ్చిన సంక్షేమ ఫలాలను తెలియజేస్తూ పిల్లల భవిష్యత్తు కోసం ఎవరిని విశ్వసిస్తున్నారని వారి అభిప్రాయాలను ప్రజా మద్దతు పుస్తకంలో నమోదు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కోటి కుటుంబాలను కలవగా 79లక్షల మిస్డ్ కాల్స్ వచ్చాయన్నారు. పత్తికొండ నియోజకవర్గంలో మెగా పీపుల్స్ సర్వేలో భాగంగా 58,232 కుటుంబాలను కలవడం జరిగిందన్నారు. ఇంకా మిగతా ఇండ్లకు వెళ్లి జగన్ చేస్తున్న అభివృద్ధిపై వివరిస్తామన్నారు. తోగార్చేడు యాగంటిపల్లె ,కొట్టాల గ్రామాలలో గడవగడప మన కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి జగన్ ఇచ్చే సంక్షేమ ఫలాలపై వివరిస్తున్నామని ఆమె తెలిపారు.మండల అధ్యక్షులు వెంకటరామిరెడ్డి వెల్దుర్తి, క్రిష్ణగిరి మండల కన్వీనర్లు రవి రెడ్డి వెంకట రాముడు, ఎంపిటిసి సుశీల, శరభారెడ్డి, దస్తగిరి ,బాలన్న, రామచంద్రుడు, సుభాష్ పాల్గొన్నారు.

అతివేగం ప్రమాదకరం

విశాలాంధ్ర-మహానంది: సోమవారం మహానంది లోని ఆటో డ్రైవర్లకు ఎస్ఐ నాగేంద్ర ప్రసాద్ కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ ఆటో లలో ప్రయాణికులను పరిమితికి మించి ఎక్కించుకోకుండా ఉండాలన్నారు.డ్రంక్ అండ్ డ్రైవ్ లేకుండా వాహనాలను జాగ్రత్తగా నడపాలనీ, ప్రయాణికుల పట్ల మర్యాద పూర్వకంగా మెలగాలని పోలీసులు ఇచ్చిన ఐడి కార్డులు ఉంచుకోవల్లన్నారు.

చలో ఢిల్లీకి వాల్మీకులు అధిక సంఖ్యలో తరలిరండి

విశాలాంధ్ర -హొళగుంద : వాల్మీకి బోయలను ఎస్టీలను గుర్తించాలంటూ కేంద్రం ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావడానికి మే 31నఢిల్లీ జంతర్ మంతర్ వద్ద చేపట్టే పోయే వాల్మీకుల సంకల్ప దీక్షకు వాల్మీకి సోదర సోదరీమణులు అనుబంధాల సంఘాల నాయకులు పార్టీలకతీతంగా పెద్ద సంఖ్యలో తరలి రావాలని జిల్లా వీఆర్పీఎస్ అధ్యక్షుడు రామాంజనేయులు విజ్ఞప్తి చేశారు .ఎండిఓ కార్యాలయం ముందు సోమవారం వాల్మీకుల సంకల్ప దీక్ష కరపత్రాలను వీఆర్పీఎస్ జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు, సింగల్ విండో అధ్యక్షుడు మల్లికార్జున, వైకాపా నాయకుడు కుమారస్వామి, హనుమప్ప, మల్లయ్య ,వీఆర్పిఎస్ నాయకులు లక్ష్మీనారాయణ ,వరుణ్ కుమార్, అరికెర ఆంజనేయ ,జొండే సిద్దయ్య ,వీరేష్ ,ముదుకప్ప ,పాల్తూరు గోవిందాలు విడుదల చేశారు .ఈ సందర్భంగా వీఆర్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ మార్చి 24న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ శామ్యూల్ పాల్ ఏక సభ్య కమిటీ ద్వారా నివేదిక తయారు చేసి అసెంబ్లీలో వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చడానికి తీర్మానించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలోచేర్చడానికి ముఖ్యమంత్రిఅసెంబ్లీలో తీర్మానించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు .మే 31వ తేదీ ఉదయం 10 గంటలకు ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద వాల్మీకుల సంకల్ప దీక్ష చేపడుతున్నామని అందుకు వాల్మీకి సోదర సోదరీమణులు పార్టీలకతీతంగా స్వచ్ఛందంగా తరలివచ్చి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు కార్యక్రమంలో విఆర్పిఎస్ నాయకులు, కార్యకర్తలు వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Change of Name

I KOLIMI HAZIRA BEE (old name) W/o S. ABDUL RAHIM, H.No.3/113, Dandegeri, 1Town, Kurnool, Kurnool District, A. P. hereby state that I have changed my name KOLIMI HAZIRA BEE (old name) TO SHAIK HAZARA BEE (new name) and known as SHAIK HAZARA BEE

Change of Name

I KOLIMI HEENA (old name) W/o KOLIMI NISAR AHMED Plot No. 301, KVR Appartment, KVR Garden, Vaddegeri, Kurnool, Kurnool Dist, here by state that I have changed my name KOLIMI HEENA (old name) TO SYEDA HEENA BEGUM (new name) and known as SYEDA HEENA BEGUM

Change of Name

I KOLIMI ABDUL RAHIMAN (old name) S/o S.MEERA MODDIN (LATE), H.No. 3/113, Dandegeri, 1Town, Kurnool, Kurnool District, A. P. hereby state that I have changed my name KOLIMI ABDUL RAHIMAN (old name)TO SHAIK ABDUL RAHIMAN (new name) and known as SHAIK ABDUL RAHIMAN